ప్రజాశక్తి

ఆదివారం 8 డిసెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సర్దు'పోట్లు'... విద్యుత్ షాక్‌లు...

సిహెచ్. కళ్యాణ చక్రవర్తి విద్యుత్ బిల్లు

సర్వీసు నెంబర్ : 6425108263552
వాడిన విద్యుత్ : 198 యూనిట్లు
మొత్తం బిల్లు : రూ.1183
అందులో అసలు కరెంటు ఛార్జీలు: రూ.855
2022 ఏప్రిల్ సర్దుబాటు ఛార్జీలు: రూ.99.25
2014 -19 సంవత్సరాలకు సంబంధించి 29వ నెల సర్దుబాటు ఛార్జీలు: రూ.56.67
2024 అక్టోబర్ సర్దుబాటు ఛార్జీలు: రూ.90.40
ఫిక్స్ ఛార్జీలు : రూ.20
కస్టమర్ ఛార్జీలు : రూ.50
విద్యుత్ సుంకం : రూ.11.88

● కరెంట్ బిల్లుల బాదుడు ప్రారంభం ● మూడు సర్దుబాటు ఛార్జీలు విధింపు

ప్రజాశక్తి - విజయవాడ : కరెంట్ ఛార్జీల 'బాదుడు' ప్రారంభమైంది. గతంలో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు సర్దు'పోట్ల'తో ప్రభుత్వం భారం మోపుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలల కూడా తిరగకముందే రూ.15,484 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేసింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు మాట తప్పింది. ప్రజలను తీవ్రంగా వంచించింది. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేయాల్సిన కూటమి ప్రభుత్వం కూడా అదే రీతిన ప్రజలపై భారం మోపి చేతులు దులుపుకుంటోంది. ఓవైపు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ధరలు యూనిట్‌కు రూ.12 నుండి క్రమంగా రూ.2లకు తగ్గాయని చెబుతూనే, మరోవైపు ఛార్జీలు మాత్రం తగ్గించకుండా పెంచుతోంది. 2022-23లో వినియోగించుకున్న విద్యుత్‌పై రూ.6072 కోట్లను సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నుండి వసూలు చేయడం ప్రారంభమైంది. ఇప్పటికే 2014-19 సంవత్సరాలకు సంబంధించి ట్రూ అప్ ఛార్జీలు, గత నెల బిల్లులపై 40 పైసలు సర్దుబాటు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. తాజాగా మూడో సర్దుబాటు ఛార్జీలను బిల్లులో వేశారు. దీంతో ఈనెలలో వచ్చిన బిల్లుల్లో 10 శాతం నుండి 30 శాతం వరకు ఛార్జీలు పెరిగాయి. అలాగే వచ్చే నెల నుండి 2023 -24 సంవత్సరానికి సంబంధించి 4వ సర్దుబాటు ఛార్జీలు రూ.9412 కోట్ల భారం పడనుంది. ఈ పాపం కేంద్రంలోని బిజెపి, గతంలో పాలించిన వైసిపి, నేడు పాలిస్తున్న టిడిపి, జనసేన పార్టీలదేననే విమర్శలు వస్తున్నాయి. ప్రజలకు వచ్చిన విద్యుత్ బిల్లులను పరిశీలిస్తే.. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని లింగం వెంకటలక్ష్మికి మొత్తం రూ.958 బిల్లు వచ్చింది. అందులో 2022-23లో వినియోగించుకున్న విద్యుత్‌కుగాను సర్దుబాటు ఛార్జీలు రూ.282 (30శాతం) ఉన్నాయి. వాస్తవంగా విద్యుత్ ఛార్జీలు 30 శాతం ఉండగా, సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీలు 70 శాతం వరకూ వచ్చాయి.

లింగం వెంకటలక్ష్మి విద్యుత్ బిల్లు
విజయవాడ అజిత్‌సింగ్‌నగర్

సర్వీసు నెంబర్ : 6425108274576
వాడిన విద్యుత్ యూనిట్లు : 146
మొత్తం బిల్లు : రూ.958
అసలు కరెంటు ఛార్జీలు : రూ.543
2022 ఏప్రిల్ సర్దుబాటు ఛార్జీలు : రూ.281.92 (30 శాతం)
2014 - 19 సంవత్సరాల 29వ నెల సర్దుబాటు ఛార్జీలు: రూ.3.82
2024 అక్టోబర్ సర్దుబాటు ఛార్జీలు: రూ.40.10
ఫిక్స్ ఛార్జీలు : రూ.30
కస్టమర్ ఛార్జీలు : రూ.50
విద్యుత్ సుంకం : రూ.8.76

దట్టంగా పొగ మంచు

● వెనక్కి వెళ్లిపోయిన విమానాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో శనివారం ఉదయం దట్టమైన పొగ మంచు అలముకోవడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు విమానాల్లో గాల్లో చక్కర్లు కొట్టి వెనక్కి వెళ్లిపోయాయి. షార్జా, ఢిల్లీ నుండి వచ్చిన విమానాలు గన్నవరం విమానాశ్రయంలో దిగేందుకు వాతావరణం అనుకూలించకపోవడం కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టాయి. రన్‌వేపై దిగే పరిస్థితిలేకపోవడంతో తిరిగి హైదరాబాదు వెళ్లి లాండ్ అయ్యాయి. 11 గంటల అనంతరం వాతావరణంలో పొగ మంచు తగ్గిన తర్వాత తిరిగి గన్నవరం చేరుకున్నాయి.

నేడు గాదె సుబ్బారెడ్డి సంస్మరణ సభ

ప్రజాశక్తి - తాడేపల్లి : సిపిఎం సీనియర్ నాయకులు, పిఎన్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని సిఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతుంది. ఈసభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, వై.వెంకటేశ్వరరావు పాల్గొంటారు.

ఇప్పటి నుండి ప్రభువు నందు మృతి నొందిన మృతులు ధన్యులు ప్రకటన : 14:13

శ్రద్ధాంజలి

జననం : 19-01-1958
మరణం: 26-11-2024

కీ॥శే॥ కర్రా ఝాన్సీ లక్ష్మిబాయి గారు

(Rtd HM CSIPS రంగన్నగూడెం, బాపులపాడు మండలం)

చిరునవ్వుకు ప్రతిరూపమై అందరినీ ఆప్యాయంగా పలకరించి మా అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన నీవు మా హృదయాలలో పదిలం...

భర్త : కర్రా వరప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు

ఆదరణ కూడిక : 08-12-2024 ఆదివారం ఉదయం 10-30 గం.లకు గన్నవరం, రాయ్‌నగర్ కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

రైతులతో దురుసుగా వ్యవహరిస్తున్న తహశీల్దారు సురేష్

అనాసాగరం వద్ద ఉద్రిక్తత

● ఎన్‌హెచ్ విస్తరణ బాధిత రైతుల నిరసన
● నష్టపరిహారం కోసం పెట్రోల్ బాటిల్‌తో ఆందోళన
● రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి- నందిగామ : తమకు నష్టపరిహారం చెల్లించడంలో అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ శనివారం నందిగామ శివారు అనాసాగరం గ్రామానికి చెందిన బాధిత రైతులు ఆందోళనకు దిగారు. బైపాస్ రోడ్డుకు భూమి ఇచ్చిన తమకు గత నాలుగు సంవత్సరాలుగా నష్టపరిహారం ఇప్పించడంలో నందిగామ మండల (మిగతా 2లో)

తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా నిలవాలి

● మెగా పేరెంట్స్ డేలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అనుసంధానంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు మెగా పేరెంట్స్‌డే ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మిచలీపట్నం మున్సిపల్ గర్ల్స్ పార్క్ హైస్కూల్‌లో శనివారం మెగా పేరెంట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాతదేవోభవ, పితదేవోభవ, ఆచార్యదేవోభవ ఆర్యోక్తి, తల్లిదండ్రులు మనకు జన్మనివ్వగా, సమాజంలో నడుచుకునే విధానం, విద్య నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు. మన ఉన్నతిని ఆశించే గురువులను, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు (మిగతా 2లో)

సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

రైతు బజార్లో దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని సాంబమూర్తిరోడ్‌లో గల రైతు బజారులో పదహారు దుకాణాలకు అర్హత గల డ్వాక్రా / డ్వాక్వా గ్రూపుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అర్హులైన డ్వాక్రా / డ్వాక్వా గ్రూపులు ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోపు దరఖాస్తులను ఎస్టేట్ ఆఫీసర్, రైతు బజార్, సాంబమూర్తిరోడ్ లేదా జిల్లా అగ్రి ట్రేడ్ మరియు మార్కెటింగ్ అధికారి, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ యార్డు, గొల్లపూడి, విజయవాడ వారికి సమర్పించాలని సూచించారు.

నేడు ఎన్ఎంఎంఎస్ పరీక్ష

పది కేంద్రాల్లో నిర్వహణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష ఆదివారం ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఈ పరీక్ష పది కేంద్రాల్లో జరుగుతుందని తెలిపారు. జెడ్‌పీ హైస్కూల్ (నందిగామ), శ్రీ విద్య హైస్కూల్ (రైతుపేట, నందిగామ), శ్రీ చైతన్య హైస్కూల్ (రైతుపేట, నందిగామ), జెడ్‌పీ గర్ల్స్ హైస్కూల్ (నడిమి తిరువూరు), గవర్నమెంట్ హైస్కూల్ (తిరువూరు), కేబీసీ జెడ్‌పీ బాలుర హైస్కూల్ (పటమట, విజయవాడ), కేఎస్ఆర్ జెడ్‌పీ బాలికల హైస్కూల్ (పటమటలంక, విజయవాడ), ఏకేటీపీ ఎంసీ హైస్కూల్ (ఎస్ఎన్ పురం, విజయవాడ), ఎంకే బైగ్ ఎంసీ హైస్కూల్ (ఏఎస్ నగర్, విజయవాడ), గాంధీ మునిసిపల్ హైస్కూల్ (వన్ టౌన్, విజయవాడ)లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మొత్తం 2,248 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

భోజనం సరఫరాకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ గొల్లపూడిలోని బీసీ భవన్‌లో నిర్వహించే యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ పొందే అభ్యర్థులకు భోజనం సరఫరాకు ఆసక్తిగల మెస్, క్యాటరింగ్ సంస్థలు, వ్యక్తులు ఈనెల పదో తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా ఓ ప్రకటనలో తెలిపారు. ntr.ap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ధ్రువపత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారితో అసిస్టేషన్ చేయించి, దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, డోర్ నెం. 74-2-1/5, అశోకనగర్, పండరిపురం, రోడ్డు నెం.8, విజయవాడ-520007లో స్వయంగా సమర్పించాలని సూచించారు.

కార్పొరేట్తో సమానంగా ప్రభుత్వ బడులు

మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్లో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ బడులను మరింత అభివద్ధి చేయడంతోపాటు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ లక్ష్మీశ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యా బోధన చేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్‌తో స్కూళ్లతో పోల్చితే ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విద్యా, క్రీడా, సాంకేతిక రంగాలలో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ప్రభుత్వ స్కూళ్లను మరింత అభివద్ధి చేయడంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి తోడ్పాటును అందించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పేరుతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన్నట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు (మెగా పీటీఎం) కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కలెక్టర్‌కు పాఠశాలల ఉపాధ్యాయ బందం ఘనంగా స్వాగతం పలికింది. ఆ తర్వాత ఆయన నేరుగా విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠశాలలో విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అనంతరం ఎన్‌సీసీ కేడెట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించి పిల్లల యోగ క్షేమాలు, విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే దాతల సహకారంతో నిర్మించిన మర్రెడ్డి సీతారావమ్మ సైన్స్ లేబోరేటరీని పరిశీలించారు. సందర్భంగా లక్ష్మీశ మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో అందరి అభిప్రాయాలను స్వీకరించి అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా 939 పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. నున్న హైస్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు నేడు అనేక మంది పాఠశాల అభివద్ధికి తోడ్పాటును అందించడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థుల నుంచి రూ.50 లక్షల విరాళం సమీకరించి అదనపు తరగతి గదులు, సైన్స్ లేబోరేటరీ, డైనింగ్ హాల్, సైకిల్ షెడ్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన నరెడ్ల సత్యనారాయణరెడ్డిని కలెక్టర్ లక్ష్మీశ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయ పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతి కార్యక్రమాలను కలెక్టర్ తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బందం కలెక్టర్ లక్ష్మీశను ఘనంగా సత్కరించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల తహాశీల్దార్ బీ సుగుణ, ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బొంతు సరోజిని, విద్యా కమిటీ చైర్మన్ జీ కుమార్, నున్న రూరల్ ఎస్ఐ ఎన్ విమల తదితరులు పాల్గొన్నారు.

అనాసాగరం వద్ద ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పట్ల అధికారులు దురుసుగా వ్యవహరిస్తూ సరైన సమాధానం కూడా చెప్పడంలేదని విమర్శించారు. నాలుగు సంవత్సరాలుగా నందిగామ తహాశీల్దారు కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరిగి అర్జీలు దాఖలు చేసినా తమకు ఇప్పటికీ నష్టపరిహారం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామ తహాశీల్దారు తన సిబ్బందితో కలిపి మరోసారి బైపాస్ రోడ్ పనులు చేయించడానికి యంత్రాలతో ఆ ప్రాంతానికి వెళ్లడంతో ఆందోళనకు దిగారు. పెట్రోల్ బాటిల్ చేతబూని రెవెన్యూ అధికారులకు అడ్డుపడ్డారు. తమకు పరిహారం ఇవ్వకుండా రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని ఆందోళనకు దిగారు. ఒక రైతు ఏకంగా పెట్రోల్ బాటిల్‌తో ఎమ్మార్వోతో వాగ్వాదానికి దిగాడు. 'చస్తే చావండి' అంటూ తహాశీల్దారు తమ పట్ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో, రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. నష్టపరిహారం విషయమై రైతులు తమ కార్యాలయం వస్తే చర్చించుకుందామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

తహాశీల్దారు కార్యాలయం వద్ద రైతులు ఆందోళన

జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం నందిగామ తహాశీల్దారు కార్యాలయం వద్ద కూడా ఆందోళనకు దిగారు. సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన అనాసాగరం గ్రామ రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా తహాశీల్దారు చిందులు తొక్కడం సరికాదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధిత రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నందిగామ తహాశీల్దారు సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. తహాశీల్దారు సురేష్ మాట్లాడుతూ బాధిత రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులు నందిగామ ఆర్‌డిఓ కె బాలకష్ణను కలిశారు. దీనిపై ఆర్‌డిఓ స్పందిస్తూ సోమవారం రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రకటన

నా క్లయింటు అయిన నల్లా శారద, భర్త. ఎన్.వి.ఎల్. ప్రసాద్, డోర్ నెం. 26-11-19, హిందీ వీధి, కరీమ్ హోటల్ దగ్గర, గాంధీనగర్, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు ది.25-11-2024వ తేదీన విజయవాడ గాంధీనగర్ సెంటర్‌కు జిరాక్స్‌కు వెళ్ళి అక్కడ నుండి వారి ఇంటికి వస్తుండగా మార్గమధ్యములో తన బండికి తగిలించిన కవర్ పోయినది. అందులో నా క్లయింటు కొనుగోలు చేసిన ఆస్తి యొక్క డాక్యుమెంట్ నెం.2277/1999 ఒరిజనల్ ఉన్నది. సదరు డాక్యుమెంట్ నెం. 2277/1999 ఎవరికైననూ దొరికిన దానిని ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు. వాటిపై ఎవరు ఎటువంటి క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకున్న అవి నా క్లయింటును బైండు చేయజాలవు. **షెడ్యూలు:** రంగారెడ్డి జిల్లా వారి పరిధిలో గల పెద్ద అంబర్‌పేట రిజిస్ట్రార్ వారి యిలాకా హయాత్‌నగర్, రెవెన్యూ మండలం, కొహెడా గ్రామ పంచాయతీ శివప్రియా నగర్ ఏరియాలో చేరిన ప్లాటు నెం.254 సర్వే నెం. 196 దాఖలా య.7-15 గుంటలలో చ.గ. 200-0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.253, **పడమర:** ప్లాటు నెం.255, **దక్షిణం:** 30 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం. 251. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.200-0లు లేక చ.మీ. 167.23లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము.

కె.వి. నవీన్ కుమార్, అడ్వకేట్
శివబాలాజీ వీధి, మురళీ నగర్, కానూరు,
పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.
సెల్: 8309765045

NOTICE
IN THE COURT OF THE II ADDITIONAL JUDICIAL 1ST CLASS MAGISTRATE, MACHILIPATNAM
O.S. NO. 363/2024

Between :
State Bank of India, Main Branch, Machilipatnam, Rep. by its Chief Manager ..... Plaintiff

And

2) Cheeli Sailaja D/o. Lakshmana, 28 years, Secretary Sramika Mahila Mandali, Self Help Group-1, R/o. D.No. 9/385-2, Jagjeevan Nagar, Balaramuni peta, Machilipatnam.
5) Cheeli Durga, w/o. Venkateswara Rao, 47 years, Member, Sramika Mahila Mandali Self Help Group-1, R/o. D.No. 9/425, Jagjeevan Nagar, Balaramuni peta, Machilipatnam.
8) Cheeli Saraswathi, W/o. Veerababu, 37 years, Member, Sramika Mahila Mandali Self Help Group-1, R/o. D.No. 9/425-1, Jagjeevan Nagar, Balaramuni peta, Machilipatnam.
10) Cheeli Veeramma W/o, Ramu, 48 years, Member, Sramika Mahila Mandali Self Help Group-1, R/o. D.No. 9/385-2, Jagjeevan Nagar, Balaramuni peta, Machilipatnam. ..... Defendants

పై నెంబరు దావాలో 2, 5, 8 మరియు 10వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 24-12-2024 న వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-12-2024

మచిలీపట్నం,
ది.7-12-2024

ఇట్లు
పి.రమాకాంత్
వాది తరఫు న్యాయవాది, మచిలీపట్నం.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION), MOVVA
O.S. NO. 81/2021

Between :
Indian Bank, Movva, Rep by its Branch Manager, Movva, Krishna, Movva .... Plaintiff

Vs

1) Davu Krishna
2) Parise Sujatha .... Defendants

To,
D1 : Davu Krishna, s/o Punnaiah, Hindu, aged about 45 years, Properties, R/o D.No. 6/35, Pedasanagallu Village, Movva Mandal, Krishna dist.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం చివరిసారిగా ది. 31-12-2024 నాడు వాయిదా అయివున్నది. కావున మీరు సదరు దావా రోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో పరోక్షంగా తీర్మానించెదరు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం దావా సమను ఈ పబ్లికేషన్ ద్వారా అమలు చేయటం జరిగింది.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 31-12-2024

ఇట్లు
సనకా రఘురామ ప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
మొవ్వ
ది.25-11-2024
ఫోన్ : 99499 88835.

తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందన్నారు. నేటి సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అభివద్ధి చేయడంతో పాటు డ్రాపవుట్స్ నివారణకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా ఉంటూ సెల్ ఫోన్ అవసరం మేరకే వినియోగించేలా చూడాలని మంత్రి సూచించారు. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. పాఠశాల స్థాయిలోనే ఈగల్ ఫోర్స్ టీమ్‌లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇన్నోవేషన్స్ కోసం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో త్వరలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 2, 3 తేదీల్లో మచిలీపట్నంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పార్క్ గర్ల్స్ హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల అభివద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామన్నారు. అనంతరం మంత్రి తల్లిదండ్రులచే తమ పిల్లలను ప్రతిరోజు బడికి పంపుతామని, వారి విద్యా, మానసిక, నైతిక వికాసానికి చేయూతనిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తారని, అందుకే తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రభుత్వం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందని అన్నారు. వారానికోసారైనా ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సెల్ ఫోన్ దుష్పరిణామాలకు గురికాకుండా చూడాలని సూచించారు. డీఈవో వెంటనే స్పందించి సోమవారం నుండి శనివారం వరకు రోజుకో తరగతి చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రామకష్ణను డీఈవో ఆదేశించారు. ఈ పాఠశాలలో స్కూల్ అవర్స్‌లో ఉపాధ్యాయులు సెల్ఫోన్ వినియోగం నిషేధం ఇప్పటికే అమలు చేస్తున్నట్లు డీఈవో తెలిపారు. డీఈవో పివిజె రామారావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మహిళా పోలీస్ హేమలత సైబర్ నేరాల గురించి విద్యార్థినిలకు వివరించారు. తల్లిదండ్రులలో మహిళలకు రంగోలి, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించగా, విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థిని బి.పద్మ ఈ పాఠశాలలో కష్టపడి చదివి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విషయం విద్యార్థులతో పంచుకుని, తనలాగా కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రామకష్ణ పాఠశాల సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు బండి రామకష్ణ, సోడిశెట్టి బాలాజీ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల అభివద్ధికి, విద్యార్థుల విద్యోన్నతికి పలువురు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. బందరు మండల ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక డివిజన్ ఇంచార్జ్ రాంబాబు వందన సమర్పణ గావించారు. డిఎంహెచ్‌వో డాక్టర్ జి గీతాబాయి, పలువురు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రోటరీ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు అధ్యక్షులు చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం చేతుల మీదగా పెనమకూరు గ్రామానికి చెందిన రైతు అదష్టరావుకు శనివారం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని పెనమకూరు గ్రామానికి చెందిన రైతు పాముల అదష్టరావు ఎద్దు ఇటీవల చనిపోయింది. దీంతో అదృష్టరావుకు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కెసిపి జిఎం వి.వి పున్నారావు , డీజీఎం వెంకటేశ్వర్లు మరియు రోటరీ సెక్రటరీ అమీర్ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచే మంచి ఆహార అలవాట్లు నేర్పాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : చిన్ననాటి నుండి విద్యార్థులకు మంచి ఆహారపు అలవాట్లు నేర్పించాలని చెరకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త శైలజారాణి అన్నారు. ఎంకె ఇంగ్లీషుమీడియం హైస్కూల్ లో ప్రాథమిక తరగతుల విద్యార్థులు, తలితండ్రులకు శనివారం నిర్వహించిన లిటిల్ చెఫ్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భం గా విద్యార్థుల తలితండ్రులు వారి పిల్లలతో వివిధ రకాల వంటలు తయారు చేయించి విజేతలకు స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు బహుమతులు అందచేశారు. విద్యార్థులు, తలితండ్రులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలన్న ఉద్దేశంతో అవగాహన కల్పించామన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-మోపిదేవి : ఆచార్య ఎన జి.రంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు జాతీయ సేవ పథకంలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమ తులు అందించారు. మండల పరిధిలో రావివారిపాలెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల ఆధ్వర్యంలోనీ, వ్యవసాయ కళాశాల బాపట్ల అగ్రికల్చర్ రావెప్ విద్యార్థినీలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆటల పోటీలు, సజనాత్మకత పెంపొందించే పోటీలు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య పాల్గొన్నారు. రైతులు జొన్నలగడ్డ పిచ్చేశ్వరావు, కావూరి కుటుంబరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోడూరులో కుక్కలు స్వైరవిహారం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులో ప్రజలు కొంతకాలంగా కుక్కలతో బెంబేలెత్తిపోతున్నారు. రాత్రనక, పగలనకా గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తున్నాయి. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు బెంబేలె త్తిపోతున్నారు. కోడూరు సంత మార్కెట్లో, నరసిం హపురం రోడ్లో, కోడూరు పలు ప్రాంతాలలో డజన్ల సంఖ్యలో కుక్కలు ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా హల్చల్ చేస్తున్నాయి. వాహనాలకు, పాదచారులకు అడ్డం పడి భయాందోళన కలిగించడంతో భీతుల్లుతున్నారు. మరోవైపు రాత్రి సమయాల్లో అన్ని వీధుల్లో కుక్కలు అధిక సంఖ్యలో గుంపులుగా తిరుగుతూ, వాహనదారులను వెంట పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామపంచాయతీ వారు కుక్కల నివారణపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆపదలో ఉన్న వారికి అనుక్షణం అండగా ఉంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మంత్రి నివాసంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని అందించారు. పేదలకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎవరికి ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సాయం కావాలన్నా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. జన్ను నారాయణమ్మ రూ.40 వేలు, తుమ్మల సత్యన్నారాయణ రూ.57 వేలు, హాలీ మున్నీషా రూ.1.50 లక్షలు, షేక్ మున్వర్ రూ.30 వేలు, మిస్కిన్ రూ.42 వేలు, ఇక్కుర్తి సాయి బాబు రూ.92 వేలు, నర్గీష్ ఫాతిమా రూ.30 వేలు, చిట్టజల్లు రాజశేఖర్ రావు రూ.1.58 లక్షలు, తమటం శ్రావణి రూ.37, పెడిరింగ ధనెమ్మ రూ.60, జడ్డు వెంకటేశ్వరరావు

చెక్కు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

రూ.30 వేలు, విశ్వనాథపతి రోహిత్ రూ.60 వేలు, శ్రీరాం నాగబాబు రూ.1.66 లక్షలు, గౌర సుబ్బలక్ష్మి రూ.51 వేలు, మద్దుల లక్ష్మి రూ.1.08 లక్షలు, ఎం.జహిరుద్దీన్ రూ.37 వేలు, కొల్లు చిన్ని రూ.82 వేలు, గోశాల నాగబాబు రూ.లక్ష, బొప్పనమ్మ రూ.37 వేల చెక్కులు అందజేశారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ కళాశాల జాతీయ సేవా పథకం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది. రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ గుడివాడ శేషుబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువురు రక్తదాతలు కలసి మొత్తం 51 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కష్ణా జిల్లా చైర్మన్ తోట బాలాజీ, వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు కార్యదర్శి శంకర్నాథ్, ఎంపీటీసీ బొప్పన భాను, నాగాయలంక సబ్ బ్రాంచ్ చైర్మన్ విష్ణు, అవనిగడ్డ బ్రాంచ్ వైస్ చైర్మన్ గరికపాటి హరిప్రసాద్, కోశాధికారి అల్లం శెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతయ్య టెక్నీషియన్స్ రెడ్ క్రాస్ సభ్యులు జిల్లా కోఆర్డినేటర్ హరికష్ణ పాల్గొని రక్తాన్ని సేకరించారు.

ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ : తుఫాన్ ప్రభావానికి గురైన ప్రతి రైతును ఆదుకునే విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం గుడివాడ సుందరయ్య భవనంలో విలేకరులతో మాట్లా డుతూ కృష్ణాజిల్లాలోని అనేక మండలాల్లో అధిక శాతంలో రైతులు తుఫాన్ ప్రభావానికి గురయ్యారన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడానికి చాలా ఇబ్బందులు పడుతూ రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకుని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మంత్రులు కూడా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం తేమ శాతం కూడా 25 శాతం ఉన్నా కూడా సడలింపు చేస్తామన్నామని చెప్తున్నారన్నారు. అలాగే ఎక్కడైనా ధాన్యం దెబ్బతిని మొలకెత్తినటువంటి ధాన్యాన్ని కూడా రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకోవాలన్నారు. అదేవిధంగా రైతుల అకౌంట్లలో నగదు 48 గంటల్లో జమచేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా ఎంటియు 1262 రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ ఘోష్, కొలుసు శ్రీమన్నారాయణ, వక్కలగడ్డ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ సబ్ ట్రెజరీ కంప్యూటర్ ఆపరేటర్ మృతి

సైకం రాణా ప్రతాప్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ ట్రెజరీ కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న సైకం రాణా ప్రతాప్(48) శుక్రవారం రాత్రి ఒంటి గంట సమయంలో గుండెపోటుతో మరణించారు. ఆయన సతీమణి దుర్గారాణి రెండో వార్డ్ లోని బీసీ బాలికల వసతి గృహం అధికారి గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఇరువురు కుమార్తెలు. రాణా ప్రతాప్ ఆకస్మిక మతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. శనివారం రెండో వార్డ్ లోని ఆయన స్వగహం వద్ద ఉన్న ప్రతాప్ భౌతికాయాన్ని రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, సంప్రదాయ మత్స్యకారుల సేవాసమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు సందర్శించి నివాళులర్పించారు. రాణా ప్రతాప్ 2006 నుంచి 2009 వరకు జాతీయ మత్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర విభాగం కార్యదర్శిగా కూడా పనిచేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వైసీపీ రైతు విభాగం రాష్ట్ర నాయకులు కడవకొల్లు నరసింహారావు రాణా ప్రతాప్ భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ఎన్నారై టిడిపి నాయకులు బొ బ్బా గోవర్ధన్, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాస్ లు రాణా ప్రతాప్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు

రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన విక్కుర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తెలుగుదేశం పార్టీ మోపిదేవి శాఖ అధ్యక్షుడు కావూరి రామకృష్ణ కుటుంబాన్ని పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు పరామర్శించారు.. శనివారం మోపిదేవి శివారు రావివారిపాలెం గ్రామంలోని రామకృష్ణ ఇంటికి వెళ్లి ఆయన సతీమణి మాధవిని పరామర్శించిన ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు రామకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ నాగినేని శేషగిరిరావు రావి హేమంత్ ఉన్నారు

శంకర్ను కలిసిన యశస్వి

ప్రజాశక్తి - భవానీపురం : జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ ఆహ్వానం మేరకు వారి స్వగహానికి విచ్చేసి, మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆతిథ్యం స్వీకరించిన తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి , వారి కుటుంబ సభ్యులు. వీరికి బాడిత శంకర్ సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం హెచ్బీ కాలనీలోని షారోన్ చర్చ్ ఫాస్టర్ మొవ్వ పరిశుద్ధబాబు ఆధ్వర్యంలో, వన్టౌన్ ఫెలోషిప్ సహకారంతో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉయ్యూరుకు చెందిన హోప్ హాస్పటల్ వైద్యులు డా. యం. జాన్ డేవిడ్, ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ జిల్లా సలహాదారు రెవ. చాట్ల రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన స్కిట్ పలువురిని ఆకట్టుకుంది.

సిపిఎం రూరల్ కార్యదర్శిగా ఆంజనేయులు

విజయవాడ: విజయవాడ రూరల్ మండల సిపిఎం 6వ మహాసభ మంగళాపురంలో జి.రంగారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ మహాసభకు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నున్న కార్యదర్శి గుంటక చిన్నవెంకటరెడ్డి పాల్గొన్నారు. మహాసభలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యదర్శిగా మాతంగి ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా చప్పిడి రాంబాబు, సట్టు శ్రీనివాసరావు, దుర్గారావు, వెంకటేశ్వరరావు, డిల్లీ వెంకటేశ్వరావు, రమేష్ ఎన్నికయ్యారు.

ఆంజనేయులు

డిజిటల్ లెర్నింగ్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విస్సన్నపేట: కొండపర్వ గ్రామంలోని గిరిజన గురుకుల సంక్షేమ ప్రతిభా కళాశాలలో, గిరిజన సంక్షేమ పాఠశాలలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్, బర్నింగ్ హోం, రెడ్డి లేబరేటరీస్ సహాయ సహకారంతో ఏర్పాటు చేయబడిన స్టెమ్ ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ఆర్‌టిఐఎస్ చైర్మన్ కె.హేమలత గురుకులం, డిప్యూటీ సెక్రటరీ సుభాషిణి రాణి, జిల్లా డిటిడబ్ల్యుఓ ఏ రాము, ఎంఈఓ సుధాకర్, గ్రామ సర్పంచ్ జీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల గంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స చేయించుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే రాజగోపాల్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. సహాయనిధి నుండి మంజూరైన 50 వేల రూపాయల చెక్కును శనివారం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాపంచుల స్వామి, కుంచపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో అధికారులకు వ్యవసాయ శిక్షణ, సందర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కృష్ణంరాజు, జిల్లా వ్యవసాయ అధికారిని డిఎంఎఫ్ విజయకుమారి, వ్యవసాయ పాలిటెక్నిక్ సహాయ అధ్యాపకులు డాక్టర్. బి. వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్ర, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. కే. అచ్యుత్ రాజు వివిధ మండల అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పంటలు ప్రస్తుత పరిస్థితి వాటిలోని తెగుళ్ల యాజమాన్య పద్ధతులు గురించి వ్యవసాయ అధికారులకు వివరించారు. విజయకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఈ క్రాప్ బుకింగ్ వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం వ్యవసాయ పరిశోధన కేంద్రం, గరికపాడు క్షేత్ర సందర్శన చేసి వివిధ పంటలలో చీడపురుగులు వాటి యాజమాన్య పద్ధతుల గురించి తెలుసుకున్నారు.

బాలిక ఆత్మహత్య

ప్రజాశక్తి-జి.కొండూరు: మండలంలోని చెగిరెడ్డిపాడులో ఓ బాలిక పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన గోళ్ల గోపాలరావు, నాగమణి దంపతుల ఏకైక కుమార్తె గోళ్ల భాగ్యలక్ష్మి (17)తో జి.కొండూరు మండలం చెగిరెడ్డిపాడులోని మామిడి తోటలో కాపుల నిమిత్తం నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఎనిమిది గంటలకు పురుగుల మందు సేవించగా స్థానిక మైలవరం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. జి కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమ్రితసాయిలో కేంబ్రిడ్జి ఇంగ్లీష్ యాప్ ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ప్రోగ్రాంతో పాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులో భాగంగా పాలిటెక్నిక్ విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ సమాచార యాప్‌ను కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామమోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ మెంబర్ పి.మల్లిఖార్జుననాయుడు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా విద్యార్థులు ప్రస్తుత ఆంగ్ల పరిజ్ఞానాన్ని, తద్వారా లాంగ్వేజ్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ఈ యాప్ ఇన్స్టాలేషన్ మరియు దీనిలోని కాన్సెప్ట్స్ నేర్చుకునే పద్ధతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. రామమోహన్‌రావు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా స్వయంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొందినవారికి ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందని, తద్వారా విజయాలు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ టాపర్ వి.మీనాక్షి కి టాబ్లెట్ పి సి తో పాటు ప్రశంసా పత్రాన్ని సెక్రటరీ రామ మోహన్ రావు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కృష్ణశాస్త్రి, పాలిటెక్నిక్ ఇంచార్జి చిన్న వీరయ్య, భాను మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలి : సిపిఎం

విద్యుత్ బిల్లులను పరిశీలిస్తున్న నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై కూటమి ప్రభుత్వం మోయలేని భారం మోపిందని, వీటిని వెంటనే తగ్గించాలని సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పుప్పాల కృష్ణ డిమాండ్ చేశారు. కృష్ణలంక 22వ డివిజన్‌లోని భ్రమరాంబపురం ఏరియాలో పెరిగిన కరెంటు ఛార్జీలను సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అసలు కన్నా టూ ఆఫ్ చార్జీలు, ఇతర చార్జీలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. 300 రూపాయలు అసలు కరెంట్ ఛార్జ్ అయితే రూ. 60 రూపాయలు కరెంటు బిల్లు వచ్చిందని, దీని వలన అసలు కంటే అదనపు చార్జీలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ఉరితాళ్లుగా ఉన్న స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, తూబాటి తాండవ కృష్ణ, డాక్టర్ కొమ్మూరి ఆనంద్, పరుపురెడ్డి కొండ, శీలం బాపనయ్య పాల్గొన్నారు.

గ్రామసభలో 11 అర్జీలు

ప్రజాశక్తి-వత్సవాయి: గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వత్సవాయి మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. గోపినేనిపాలెం గ్రామంలో గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు తమ సమస్యలపై 11 అర్జీలు అందజేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచి బాణావతి శ్రీనివాసరావు, ఎంపీటీసీ హుసేని, తాసిల్దార్ ఎస్ నరసింహారావు, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో సిద్ శ్రీరామ్ లైవ్ మ్యూజిక్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ నగరంలో ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ సందడి చేసారు. వేగా జ్యూవెలర్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న నగరంలో జరగబోయే లైవ్ కాన్సెప్ట్ కి సంబంధించిన బిగ్ టికెట్ బ్రోచర్‌ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తాను తమిళం అయినా తెలుగులోనే హిట్స్ ఉన్నాయని చెప్పారు. నువ్వుంటే నా జతగా సాంగ్ తనకు ఫేవరేట్ అని తెలిపారు. మ్యూజిక్ తన లైఫని రామానుజం గురువని చెప్పారు. 2019 సంవత్సరంలో కర్ణాటక లో లైవ్ కాన్సెప్ట్ చేసానని గుర్తుచేసారు. రొమాంటిక్ సాంగ్స్ చాలా పాడానని జానపద పాటలు ఎక్కువుగా పాడాలని కోరుకుంటున్నానన్నారు. అడిగా అడిగా పాట గుండెల్లో ఉండి పోతుందన్నారు. హరిహారణ్ తన ఫెవరేట్ సింగర్ అని కమల్ హాసన్ ఫేవరేట్ యాక్టర్ అని తెలిపారు. వేగా జ్యూవెలర్స్ అధినేత నవీన్ మాట్లాడుతూ సిద్ శ్రీరామ్ ప్రోగ్రాం విజయవాడలో పెట్టాలని ఏడాది నుంచి శ్రేయస్ మీడియా ద్వారా ట్రై చేస్తున్నామన్నారు. సమావేశంలో శ్రేయస్ లైవ్ ఈవెంట్ ప్రతినిధి విపున్ పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండలంలోని రెడ్డికుంట, అన్నారావుపేట, బూరగగూడెం గ్రామాల్లో నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త, ప్రిన్సిపల్, సైంటిస్ట్ బికెఎం లక్ష్మి, హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ దేవ మునిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పాతూరి బాలాజీ కుమార్, మండల ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్ వివిధ మామిడి తోటలను పరిశీలించారు. మామిడి రైతులకు సలహాలు, సూచనలను అందచేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనె మంచు పురుగులు, తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీనిని సకాలంలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకుంటే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రాత్రి ,పగలు మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎక్కువగా ఉండటం, విచక్షణారహితంగా పురుగు మందుల వాడకం వల్ల ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

ఎంఎల్‌సి ఓటర్ల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన ఓటర్ల జాబితాను ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయంలో పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు ఎన్నికల అధికారి, ఇబ్రహీంపట్నం తాసిల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. నవంబర్ 6 తేదీ వరకు తమకు అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన వారిని జాబితాలో ఓటర్లుగా నమోదు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఓటర్లు జాబితాను పరిశీలించుకుని, జాబితాపై అభ్యంతరాలను ఫారం-7 నందు, సవరణ కొరకు ఫారం-8, ఓటు నమోదు కొరకు ఫారం-18 దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. దరఖాస్తులు స్వీకరించుటకు డిసెంబర్ 9 చివరి తేదీ అని తెలిపారు.

మత్తుకు దూరంగా ఉండండి : ఎస్ఐ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరులోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎస్ఐ సత్యనారాయణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నో డ్రగ్స్ బ్రో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మత్తు పదార్థాల కు దూరంగా ఉండి ఉన్నత విద్యార్థులుగా ఎద గాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు. మీ బంగారు భవిష్య త్తుకు చదివేనని, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై పేర్కొన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండకపోతే దానివల్ల జీవితాలు పాడవతాయని, కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకో వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయ తీ చైర్ పర్సన్ జి. కస్తూరి బాయ్, ప్రిన్సిపల్ కోటి రెడ్డి, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బజాజ్ 'ఫిన్సర్వ్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: బజాజ్ ఫిన్సర్వ్ హెల్త్ కేర్ ఫండ్‌ను ప్రారంభించినట్లుగా బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ ప్రతినిధి ఎంఎల్ కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. ఇది ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ అని,. ఇది హెల్త్, వెల్నెస్ సంబంధిత రంగాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని సృష్టించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: మాచవరంలో కెవిపిఎస్ నిర్వహిస్తున్న పూలే-అంబేద్కర్ ట్యూషన్ పాయింట్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జెండాను రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ ఆవిష్కరించారు. ట్యూషన్ పాయింట్‌లోని విద్యార్థులకు గత నెల 26వ తేదీన నిర్వహించిన వక్తత్వ పోటీలలో విజేతలకు డాక్టర్ డి మహబూబు సుబానీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు చింతల శ్రీనివాస్, గోనుగుంట్ల అరుణ, తాళ్ళూరి నరసింహారావు, స్థానిక పెద్దలు కొసనం కోటేశ్వరావు, యారం రామారావు, గుడిశ అమృతరావు, బత్తుల నాగేశ్వరరావు, లాయర్ వై.మనోజ్, యప్పుట రాజు, కె.వెంక టేశ్వరమ్మ, కె.సమాదానం, సాలి వేణు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

విఆర్‌ఒకు గాయాలు

ప్రజాశక్తి-వత్సవాయి: ఓ లారీ అదుపుతప్పి మక్కపేట విఆర్‌ఓను ఢీ కొట్టిన సంఘటన మక్కపేట గ్రామ సెంటర్లో చోటుచేసుకుంది. విఆర్‌ఓ గుర్రాల స్వామి భీమవరం నుంచి పని మీద వెళ్లి తిరిగి వస్తుండగా మక్కపేట సెంటర్లో రోడ్డు దాటుతుండగా బోనకల్లు వైపు నుంచి వచ్చిన లారీ అదుపు తప్పి ఢీకొనటంతో కాలు విరిగింది. దీంతో వైద్య నిమిత్తం జగ్గయ్యపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సుబ్బారెడ్డి మృతి కళా రంగానికి తీరని లోటు

● సంస్మరణ సభల్లో నేతలు

ఉయ్యూరులో మాట్లాడుతున్న పి. మురళీకృష్ణ

ప్రజాశక్తి-చల్లపల్లి : సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి కళా రంగానికి తీరనిలోటని పలువురు అన్నారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో శనివారం ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాకా రామచంద్రరావు అధ్యక్షతన సుబ్బారెడ్డి సంస్కరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు మాట్లాడుతూ ప్రజా కళాకారుడు సుబ్బా రెడ్డి కళల ద్వారా ప్రజలను చైతన్యపరచి ఉద్యమాల విజయవంతం కృషిచేసిన వ్యక్తి అన్నారు. సుబ్బారెడ్డితో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. సినిమాలు ఎక్కువగా చూసేవరని సినిమాలలో ఉన్న మంచిని వెలికితీసి ప్రజానాట్యమండలి కళాకారులకు శిక్షణ నిచ్చి ప్రోత్సహించే వారిని తెలిపారు. టామీ టామీ వీధి నాటకంలో విలక్షణ పాత్రను పోషించి ప్రేక్షకులను ఆకర్షించే వారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయ ణరావు అన్నారు. తొలుతగా ఆయన చిత్రప టానికి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శియ ద్దనపూడి మధు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మోపిదేవి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బండి ఆదిశేషు, చల్లపల్లి మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు, కుంపటి బాబురావు, బళ్లా వెంకటేశ్వరరావు, మద్దాల వెంకటేశ్వరరావు, నాయకులు కలపాల దానయ్యం, మేడేపల్లి వెంకటేశ్వరరావు, పల్లె సుబ్బారావు, దోనే సహదేవుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : గత మూడు దశాబ్దాలుగా ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో అనేక ఉద్యమాలు కళారూపాలను ప్రదర్శించి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేసిన పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి అకాల మరణం కళా రూపాల ఉద్యమానికి తీరని లోటని ఎంబి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పి మురళీకృష్ణ అన్నారు. శనివారం గాదే సుబ్బారెడ్డి సంస్మరణ సభ ఉయ్యూరులోని రాజేశ్వరమ్మ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ప్రస్థానం ప్రారంభించి గన్నవరం ఉయ్యూరు దివిసీమ అనేక ప్రాంతాల్లో పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారని ఆయన తెలిపారు. సిడిసి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు మాట్లాడుతూ పార్టీలు వేరైనా ఒక మంచి మిత్రుని కోల్పోయానని ప్రతి విషయంలోనూ మంచి సలహాలు సూచనలు అందించే వారని అన్నారు. ఉయ్యూరు లోని ఆఫీసు నిర్మాణంలో శ్రమించి పెద్ద భవనం నిర్మాణానికి సుబ్బారెడ్డి, రాజేశ్వరమ్మ ప్రధాన కారకులని ఆయన అన్నారు. ఉయ్యూరు నియోజకవర్గంగా ఉన్న సమయంలో తోట్లవల్లూరు పమిడిముక్కల ఉయ్యూరు మండలాల పరిధిలోని అనేక వీధి నాటికలు సాంఘిక నాటికలు రంగస్థలం నాటకాలు ప్రదర్శనలో ఆయన పాత్ర ఎక్కువ ఉండేదని రామచంద్రరావు గుర్తు చేసుకున్నారు. తొలుత గాదే సుబ్బారెడ్డి చిత్రపటానికి ముఖ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివ నాగేంద్రం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే విశ్వమోహన్, కే గోపాలకష్ణ, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే కొండబాబు ఎస్కే కాశీం, పట్టణ కార్యదర్శి బి రాజేష్, ఐద్వా నుండి బి వేణు కుమారి బి కీర్తి నాగమణి ప్రశాంతి కళాకారుల నుండి వెంకయ్య గోపయ్య నాంచారయ్య భీమవరపు రామ్మోహన్ రెడ్డి బాబ్జి కంభం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో సుబ్బారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అవార్డును అందుకుంటున్న పుట్టి రామచంద్రశేఖర్

'వికాస్‌రెయిన్‌బో' స్కూల్‌కు జాతీయస్థాయి అవార్డు

ప్రజాశక్తి - గుడివాడ : జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డును వికాస్‌రెయిన్‌బో స్కూల్ అధినేత పుట్టి రామచంద్రశేఖర్ హైదరాబాద్‌లో అందుకున్నారు. బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ఎక్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ట్రైల్ బ్లేజర్ అవార్డును అందుకున్నట్లు తెలిపిన రామచంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యారంగంలో దశాబ్దా లుగా గుడివాడ, పరిసర ప్రాంతాలలో ఉన్నత విద్యా సం స్థగా వికాస్ రేయిన్‌బో పేరును సొంతం చేసుకుందన్నారు.

10న పెడనలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్ మరియు ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెడన సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకుగాను .10. మంగళవారం పెడనలోని ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్ మరియు పెడన ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు సంయుక్తంగా తెలిపారు. ఈ జాబ్ మేళాలో, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా క్యాపిటల్ లిమిటెడ్, ఎస్బీఐ పేమెంట్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.15,000 నుండి రూ.25,000 ల వరకు పని అనుభవాన్ని బట్టి వేతనముతో పాటు ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 94404 44033 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వెణుతురు మిల్లి పాఠశాలకు దాతల సహకారంతో మైక్ సెట్ స్పీకర్లను శనివారం బహూకరణ చేశారు. కొల్లిపర పార్ధసారథి, అనసూయ, డాక్టర్ సత్యనారాయణ వితరణతో 12 వేల రూపాయలు విలువ గల విద్యార్థులకు ఉపయోగపడే మైక్ సెట్, స్పీకర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కష్ణ లక్ష్మి కి అందజేశారు. దాతలను పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

మైక్‌సెట్ బహూకరిస్తున్న దృశ్యం

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సిఎల్ వెంకటరావు

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్యుని నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్డవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. అలాగే ఆదివారం విజయ వాడ కామినేని హాస్పిటల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సిఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

పాపారావును సత్కరిస్తున్న నాయకులు

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : కొనకళ్ల

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షే మానికి సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణరావు తెలిపారు. శు క్రవారం రాత్రి అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల తేడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చిలకలపూడి పాపారావు ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంటల బీమా చేసుకోవాల్సిన రైతులు డిసెంబర్ 15వ తేది లోపు భీమా చేయించుకోవాలని చల్లపల్లి వ్యవసాయ అధికారిని శ్రీ సాయి సింధు శనివారం తెలిపారు.రబి పంట, మినుము గ్రామం యూనిట్గా ఎకరానికి 80 రూపాయలు చెల్లిస్తే ఎకరానికి 20000 వేల రూపాయలు పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే మొక్కజొన్న 84 రూపాయలకి 42000 వేల రూపాయలు, పెసర పంటకు 36 రూపాయలకి 18000 వేల రూపాయలు వర్తిస్తుందని వివరించారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకు ప్రీమియం భీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు సహకారంతో మోపిదేవి మండలం మేల మర్రులో శనివారం ఇమ్మానియేల్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 30 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వి.స్వామిదాసు, విలియం కేరి, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఈనెల 15 16 17 తేదీలలో చల్లపల్లిలో జరిగే సిపిఎం మహా జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం నేతలు శనివారం చల్లపల్లి ప్రధాన వీధులలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. గత 33 సంవత్సరాల తరువాత చల్లపల్లిలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రజల సహకారం అందించాలని నేతల కోరారు. స్థానిక ఏటీఎం సెంటర్లో 15వ తేదీ జరిగే బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారని, కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొవ్వ, చల్లపల్లి, మోపిదేవి మండల పార్టీ కార్యదర్శులు శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, బండి ఆదిశేషు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూర్రాపు పోలినాయుడు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, కుంపటి బాబురావు, బండారు కోటేశ్వరరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశా లల అభివద్ధిలో దాతల సహకారం ఎంతో అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శని వారం కేసరపల్లి శివారు వెంకట నరసింహపురంలో ఎంపీపీ స్కూల్లో పలు అభివృద్ధి పనులకు సహకారం అందిం చిన దాతలు కెళ్ల రాం ప్రసాద్, కెళ్ల రాజేష్, వారి తల్లి విజయలక్ష్మి లను సన్మానించారు. పాఠశాలలో తాగునీటి కోసం చిన్న వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు పదివేల రూపాయలు కావాలని ఉపాధ్యాయులు అడగ్గా రాంప్రసాద్ ఇవ్వడానికి అంగీకరించారు. పిల్లలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జాస్తి విజయ, ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ సమావేశమును ఘనంగా నిర్వహించారు.

పోటీలతో నైపుణ్యానికి పదును

ప్రజాశక్తి-వన్‌టౌన్: పోటీ ప్రపంచంలో రాణించేందుకు, విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు పోటీలు దోహదపడతాయని

కరూర్ వైశ్యాబ్యాంకు ఎ.జి.ఎం ఎన్. మురళీకష్ణ అన్నారు. కెబిఎన్ కళాశాల ప్రజ్ఞ క్లబ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం 'వైబ్రన్స్' అంతర కళాశాలల పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీకష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పోటీతత్వాన్ని అలవరిచేందుకు, సజనాత్మక విజ్ఞానాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ మేనేజర్ పి.వి.బి.రావు గుప్త, కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రజ్ఞ క్లబ్ కన్వీనర్ బి.మోహన్ తేజ, అధ్యాపకులు ప్రకాష్, ఆసియాబేగం పాల్గొన్నారు. వ్యాసరచన తెలుగు విభాగంలో బి.సుమశ్రీ (ఎస్‌విడి సిద్ధార్ధ లా కాలేజీ), కె.లోహిత నందన్ (శరచ్చంద్ర అకాడమి) వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. వ్యాసరచన ఇంగ్లిషు విభాగంలో టి. సాయిహర్షిత (ఎస్‌విడి సిద్ధార్ధ లా కాలేజీ), ఫైజా మొబినా (ఎస్‌విడి సిద్ధార్ధ లా కాలేజీ) వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. క్విజ్ పోటీలో పి.బి. సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, వెస్ట్రన్ డ్యాన్స్ విభాగంలో పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల, తెలుగు డిబేట్ పోటీలో నలంద కాలేజీ, ఇంగ్లిషు డిబేట్‌లో ఎస్‌విడి సిద్ధార్థ లా కాలేజీ ప్రథమ స్థానంలో నిలిచాయి.

'తల్లికి వందనం' వెంటనే అమలు చేయాలి

కార్పొరేటర్ సత్యబాబు డిమాండ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తామన్న తల్లికి వందనం పథకం వెంటనే అమలు చేయాలని సిపిఎం పశ్చిమ

సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్లో మెగా పేరెంట్స్ సమావేశం మరుపిళ్ల చిట్టి, కస్తూరి సీతారామయ్య ఎలిమెంటరీ స్కూల్లో శనివారం జరిగింది. సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్రతి విద్యార్థికి రూ.15 వేలు తల్లికి వందనం పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి వారికి పౌష్టికాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఆటస్థలం అభివద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్య సామాన్యులకు అందుబాటులో తేవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన పేరెంట్స్‌కి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదకుమారి అరుణకుమారి పాల్గొన్నారు.

టిటి పోటీలకు కెబిఎన్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని సిద్ధార్థ ఫార్మసీ కాలేజీలో ఈ నెల 6న జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల

టేబుల్ టెన్నిస్ పోటీలలో కెబిఎన్ కళాశాల టేబుల్ టెన్నిస్ జట్టు ఛాంపియన్షిప్ కైవసం చేసుకుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. అలాగే ఈనెల పదో తేదీ నుండి విట్ యూనివర్సిటీ (వెళ్ళూరు తమిళనాడు)లో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలకు కేబీఎన్ కళాశాల విద్యార్థులైన పి రూపేష్, జి కార్తీక్, ఏ గోవింద్ ఎంపికయయ్యారని ఆమె తెలియజేశారు. విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన కళాశాల వ్యాయామ విభాగ అధిపతి డి హేమచంద్రరావుని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె రామకష్ణ ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

అలరించిన త్యాగరాజ కీర్తనల గానామృతం

ప్రజాశక్తి-వన్‌టౌన్

కృష్ణానది ఒడ్డున ఉన్న పవిత్ర దుర్గాఘాట్‌లో 25 మందికి పైగా విజయవాడ కళాకారుల త్యాగరాజ పంచరత్న కీర్తనల ఆలాపనతో కర్ణాటక సంగీత గానామతం శనివారం జరిగింది. కష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవంలో ఈ కార్యక్రమం, ప్రముఖ సంత కవి త్యాగరాజ స్వామి రాసిన శాశ్వత కతులకు నివాళిగా, ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ప్రతిబింబిస్తూ ముగ్ధులను చేసింది. దుర్గగుడి కార్యనిర్వహణాధికారి రామారావు హాజరై, ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక, సాంస్కతిక ప్రాముఖ్యతను మరింత పెంచారు. దుర్గాఘాట్‌లో సేదతీరిన వాతావరణంలో ఈ గానామృతం పలువురిని



అలరించింది, అందరి హృదయాలను హత్తుకుంది. ఫెస్టివల్ రేపు కూడా కొనసాగనుంది. ఉదయం 8:30 గంటలకు, కళాకారులు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి ఆలయంలో దేవీ కతులను ఆలపించి, దుర్గాదేవికి నివాళి అర్పించి, భక్తి గానంతో పండుగను మరింత మహోత్సవంగా చేస్తారు. కష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవం భారతదేశం వైవిధ్యమైన సాంస్కతిక వారసత్వానికి ఒక ఘనోత్సవం, సంప్రదాయ కళల అభివద్ధికి టూరిజం మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని ప్రతిఫలిస్తోంది. నేటి కార్యక్రమంలో మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోపూరి గౌరీనాథ్, పోపూరి గాయత్రి, విష్ణుభట్ల కష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బందంతో పాటు ఇతర ఆర్కెస్ట్రా బందం పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఉర్దూ కళాశాలలో ఉచిత భోజన సదుపాయం

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామని ఎమ్మెల్యే సుజనచౌదరి అన్నారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కబేళా సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యాన్నపూర్ణ పథకాన్ని సుజనాచౌదరి ప్రారంభించారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షయపాత్ర సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతంలో విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం మధ్యాహ్నభోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన సుజనాచౌదరి విద్యార్థులకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఇక నుంచి ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని భరోసా ఇచ్చారు. దీనితో పాటు మరి కొన్ని కళాశాలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు చక్రధరి దాస్, రామ రాఘవ దాస్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, డిఎంఇఒ రెడ్డి కూటమి నాయకులు ఎంఎస్ బేగ్, నాగుల్ మీరా, అడ్డూరి శ్రీరామ్, బబ్బూరి శ్రీరామ్, మైలవరపు కృష్ణ, నాగోతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

10న సిపిఎం పశ్చిమ నగర మహాసభ : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 10వ తేదీన జరిగే సిపిఎం పశ్చిమ నగర కమిటీ 23వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు కోరారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో మహాసభ బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ ఉదయం 9.30 గంటలకు నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శన అనంతరం గొల్లపాలెం గట్టు ప్రాంతంలో బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, దోనేపూడి కాశీనాథ్, శ్రీదేవి, పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, పశ్చిమ నగర కమిటీ నాయకులు కె.సూరిబాబు, వెంకట్రావు (చౌదరి) తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి దంపతులు శనివారం ఆలయానికి వచ్చారు. వీరికి ఆలయ ఈవో కె.ఎస్ రామారావు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం పంచహారతుల సేవలో పాల్గొన్నారు. వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

నందిగామ ప్రభుత్వాస్పత్రి తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్‌ను నందిగామ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కె.బాలకృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా హాస్పిటల్ నందు ఓపి, మేల్ వార్డ్స్, ఫిమేల్ వార్డ్స్, చిల్డ్రన్ వార్డ్స్, పిపి యూనిట్ , ల్యాబ్ ను పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్య సేవా కింద సరిఅయిన ఆహారం రోజు అందించాలని, రోగులకు సత్వరమే వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి హాస్పిటల్ అభివద్ధి సొసైటీ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, హాస్పిటల్ సూపెరడెంట్ సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-కంచికచర్ల: విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత అని, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం శనివారం పరిటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సాహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసిపి తిలక్, రూరల్ సిఐ చవాన్, తహశీల్దార్ జాహ్నవి, ఎంపిడిఓ లక్ష్మీకుమారి, ఎంఈఓ బాలాజీ, సర్పంచ్ వై ఆనంద జ్యోత్స్న పాల్గొన్నారు. **జి.కొండూరు:** జి.కొండూరు హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వంతో కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పిల్లల విలువైన జీవితానికి ఒక గంట సమయం తల్లిదండ్రులు కేటాయించాలని ఎలా చదువుతున్నారు

జి.కొండూరులో...

వారి ప్రవర్తన ఎలా ఉంది అనే విషయంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు కొండేటి శ్రీనివాసరావు, కొండలరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసిన భోజనం ప్లేట్ల ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. **మైలవరం:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఆర్ జిఎన్‌ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో సర్పంచి మంజు భార్గవి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, ఎంపీడీవో అనురాధ ఎంఈఓ బాలు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండలంలో పలు స్కూల్స్‌లో తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, డాక్టర్ ప్రిన్సిపాల్ తబిత, ప్రిన్సిపాల్ శ్యామల, సర్పంచి సునీల పాల్గొన్నారు. **గంపలగూడెం:** సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ చావల దేవదత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఆర్డీవో కె మాధురి, సీఐ కె.గిరిబాబు, నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరి భాయ్, ఎంపీపీ గద్దల భారతి, ఎస్బిఐ మేనేజర్ జీ రవికుమార్ పాల్గొన్నారు. ముష్టికుంట్ల ప్రాథమిక, జిల్లా

కంచికచర్లలో మాట్లాడుతున్న తంగిరాల సౌమ్య

పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశంలో మాజీ ఎంపి పి గద్దె వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమంద కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ గద్దె అనిల్ పాల్గొన్నారు. **వత్సవాయి:** వత్సవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. గండ్రాయి మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తల్లిదండ్రులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో టీడీపీ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కొండపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె రామమోహన్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కొండపల్లి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **వన్‌టౌన్:** వన్‌టౌన్‌లోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, డిసిపి ఉమామహేశ్వరరాజు, నందిగామ డివైఇఓ వేణుగోపాల్, పాఠశాల హెచ్ ఎం విజయలక్ష్మీ పాల్గొన్నారు.

విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులే

- మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశంలో వక్తలు

పెనమలూరులో పాల్గొన్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

అవనిగడ్డ మండలంలో పాల్గొన్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ఉంగుటూరు మండలంలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థులకు మొదటి గురువులు తల్లితండ్రులే అని పిల్లలను బడికి పంపించడంతో బాధ్యత తీరిపోతుందనుకోకుండా పిల్లల ప్రవర్తన, అలవాట్లు, ఏమి చదువుతున్నారని ఆరా తీసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి ధిగా పాల్గొని విద్యార్థులు, తలితండ్రులను ఉద్దేశించి మట్లాడారు. ఎంఈవో-2 బి. సుధారణి, ఎస్ ఎంసి చైర్మన్ ఆరేపల్లి శివసాయి ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని జోత్స్నాదేవి, తదితరు లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వందల చరిత్ర కలిగి అనేక రంగాలలో నిష్ణాతులైన గొప్ప వ్యక్తులను అందించిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాలలోనే చదువు కున్నానని, అలాగే రాష్ట్రానికి నలుగురు మంత్రులను కూడా అందించిన ఘనత ఈ పాఠశాలకే దక్కుతుం దన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండ లి వెంకట్‌రామ్, తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎం మర్యాదదేవి, ది డ్ల కిరణ్, ఎంఈఓ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం స్థానిక కాకర్ల వీధిలోని ఏ.కె.టి.పి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల అత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైదన్నారు. ఎంఈఓ బాలాజీ, హెచ్ఎం ఉమా మహేశ్వరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే లక్ష్మి రంగనాయకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మిన్న అని రాష్ట్ర గిడ్డంగు సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావుతో కలసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించారు. మాజీ ప్రిన్సిపల్ అంజనేయులు, పూర్వ విద్యార్థులు చోడవరపు విజయకుమార్, నలంద దాస్, ఎస్ఎంసి చైర్మన్ నజీయ, హెచ్ఎం పిఎల్ నరసమాంబ పాల్గొన్నారు.అలాగే స్థానిక కార్మికనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల అత్మీయ సమావేశాన్ని హెచ్ఎం గూడపాటి నిర్మలరాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ టి.ప్రశాంతి, వైస్ చైర్మన్ కనకదుర్గ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాదలో మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఉత్సాహంగా జరిగింది. గ్రామ సర్పంచ్ వేము రాధాకష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని హెూలీస్టిక్ ప్రోగ్రస్ కార్డులు ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థి కందిమళ్ల శ్రీనివాసరావు 10 వ తరగతి లో ప్రథమ ద్వితీయ తతీయ వచ్చిన వారికి వరుసగా ఐదు వేలు, నాలుగు వేలు, మూడు వేలు అందజేస్తానని ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీపతి రామ్ గోపాల్ అధ్యక్షత వహించిన ఈ సభలో పేరెంట్స్ కమిటి ఉపాధ్యక్షురాలు వాణి యునైటెడ్ కాలేజీ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.యస్.ఆర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యాలయాలను దేవాలయాలుగా భావించాలని గన్నవరం శాసనసభ్యులు , ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో భాగంగా శనివారం రామవరప్పాడు జిల్లా పరిషత్ పాఠశాల , నిడమానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంఈఓ లు అరూరు వెంకట రత్న, సూరిబాబు , విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గొడ్డళ్ళ చిన రామారావు, నాయకులు బండి వెంకట్రావు (నాని) పాల్గొన్నారు.అలాగే గన్నవరం బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. తొలుత తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలో ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : తల్లిదండ్రులు తమ పిల్లలకు సహాయక వాతావరణాన్ని సష్టించడం ద్వారా నేర్చుకోవాలనే అభిరుచిని పెంపొందిం చడంలో తల్లితండ్రులు సహాయకులుగా ఉండాలని ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. మండలంలోని మానికొండ, వెల్దిపాడు, ఆత్కూరు , తేలప్రోలు, ఇందుపల్లి, తదితర పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగులు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించారు. గోగినేని పిచ్చయ్య చౌదరి పాఠశాలలో డ్యాన్స్ మరియు పాఠల పోటీలు నిర్వహించారు. వెల్దిపాడు జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు టి వి లక్ష్మణస్వామి, రాంబాబు, సాంబశివరావు, మల్లేశ్వరరావులు 15 వేల రూపాయల విలువచేసే ఆట వస్తువులు స్టడీ మెటీరియల్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పమిడిముక్కల మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే హనుమం తపురం ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, తాడింకి ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి ఏనుగు వెంకటరమణకుమారి, గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు జకా శ్రీనివాసరావు, చౌరగుడి ఉన్నత పాఠశాల, మేడూరు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీసి రాముల నాయక్, ఏ ఎం ఓ రాంబాబు పెచ్చులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి, గుడ్లవల్లేరు** : మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమా వేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎం.సుబ్రహ్మణ్యం తాసిల్దార్ లోకరాజు, ఎండిఓ విజయసారథి, ఎంఈఓ గోపాలకష్ణ, పాఠశాల హెచ్ఎం పద్మవతి, విద్యా కమిటీ చైర్మన్ కంచర్ల ప్రకాష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తోందని సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు పేర్కొన్నారు. మోపిదేవి మండలంలోని కొక్కిలిగడ్డ గ్రామంలో గల మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు బచ్చు ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం వారి సైకిళ్లను నిలుపుకోవడానికి మండల పరిషత్ నిధులతో త్వరలో సైకిల్ స్టాండ్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు, తండ్రులకు తాడులాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి సర్పంచ్ రాంబాబు, ప్రధానోపాధ్యా యులు ఆంజనేయులు, గ్రామ ప్రముఖులు కేశాని రాము బహుమతులను పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-నాగాయలంక** : నాగాయలంకలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎస్ఎంసి చైర్మన్ జి సుదర్శన్ బాబు, వైస్ చైర్మన్ శ్రీ రేణుక దేవి, తాసిల్దార్ ఎం. హరినాథ్ బాబు, ఎంపీడీవో శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ కె. అంకాలు, ఎంఈఓ అప్పారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : మచిలీపట్నంలోని స్తానిక జార్జి కార్నేషన్ హైస్కూల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు శనివారం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో జార్జి కార్నేషన్ ప్రధాన ఉపాధ్యాయులు రెంటచింతల వెంకట రమణ, జనసేన పార్టీ నగరఅధ్యక్షులు గడ్డంరాజు, ఇనకుదురు సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ మురాల ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మెగా పేరెంట్స్, టీచర్ మీట్ కార్యక్రమం శనివారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలోని కాలే ఖాన్ పేట గోపు వెంకట నా నా రావు మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగింది. దాతల సహకారంతో 3 లక్షల రూపాయలతో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సైకిల్ స్టాండ్ ను ప్రారంభించారు. మున్సిపల్ హై స్కూల్ స్థలదాతలను గొర్రెపాటి గోపీచంద్ ఘనంగా సత్కరించారు. పాఠశాల స్థలదాత గోపు శారద దేవి, గోపు ఉమామహేశ్వరి, రవీంద్ర, కిషోర్, ఎస్ఎంసి చైర్ పర్సన్, కే చిట్టిబాబు పాల్గొన్నారు. **ప్రజాశకి-కంకిపాడు** : పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూలలో నిర్వహించిన కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం గూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగ మధుసూదనరావు ,సర్పంచ్ లింగం. సులోచనరాణి, మాజీ సర్పంచ్ లు అన్నం. హరి రామకష్ణ , పోతన రామోజీ తదితరులు పాల్గొన్నారు.

పఠ్వీశ్వరస్వామిని దర్శించుకున్న పేర్ని

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని నడకుదురులో ఉన్న పఠ్వీశ్వరస్వామిని శనివారం మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య దంపతులు, కుమారుడు దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. నాని దంపతులకు గ్రామ సర్పంచ్ గర్భవతి సురేష్ బాబు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నడకుదురు వైసిపి గ్రామ కన్వీనర్ జంపాన అంకమ్మ, వైసీపీ నాయకులు దాసరి హరిబాబు, వడుగు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కి శనివారం ఘన స్వాగతం లభించింది. ఎంపీ కేశినేని శివ నాథ్, మరి కొందరు అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కి తిరుపతి ప్రసాదం అందజేసి వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఎంపీ బహుకరించారు.కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కి ఎంపీ కేశినేని శివ నాథ్ తో పాటు స్వాగతం పలికిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ , బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ స్వాగతం పలికారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

పామర్రు: ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లు (ఆయాలు) హైస్కూ ల్ నైట్ వాచ్మెన్‌లకు వెంటనే ఐదు నెలలుగా ఉన్న పెండింగ్ జీతాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఒడుగు గంగాధర ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆయాలలో చాలామంది రెక్క ఆడితే డొక్కాడని, బడుగు జీవులు, వితంతువులు ఉన్నారని, ఒక పక్కన పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీల బాదుడు తదితరాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే బడుగు జీవుల వేతనాలను చెల్లించలేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని, వెంటనే వారి జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పామర్రు మండల అధ్యక్షులు ఇంటి రాజు పాల్గొన్నారు.

కంకిపాడులో అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులో అంబేద్కర్ వర్ధంతిని ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షులు మువ్వల అన్వేష్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ఆచరణయోగ్యంగా ఉందన్నారు. ప్రపంచ మేధావి అయినా అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలని సూచించారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం గుంటా కోడూరు గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ఏపీ సి.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, కూటమి నాయకులతో కలిసి వెనిగండ్ల రాము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా గుడివాడలో అభివద్ధి పనులు జరిగేలా శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి పాల్గొన్నారు.

గుంటా కోడూరులో సిసి రోడ్లను ప్రారంభిస్తున్న వెనిగండ్ల, రావి

నిర్మాణ కార్మికుల సంక్షేమం ఎక్కడ..?

భవన నిర్మాణ కార్మికులు పుట్టెడు సమస్యలతో సతమతమవుతున్నారు. వీరిలో మరీ ముఖ్యంగా శ్రామిక మహిళా కార్మికుల సమస్యలు మరింత ఎక్కువుగా ఉన్నాయి. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తున్న పార్టీలు, ప్రభుత్వాలు ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితాలు, వారి కుటుంబాల్లో ఎటువంటి మార్పు రావడంలేదు. ఇప్పటి వరకు అడపాడదపా ఏవైనా అమలయ్యాయంటే సంఘాలు చేస్తున్న పోరాటాల వల్లనేనని అనుభవాలు తెలుపుతున్నాయి. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఈ రంగంలో పని చేస్తున్న శ్రామిక మహిళల సమస్యలను పరిష్కరించాలని ఏళ్ల తరబడి పలు రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నా అట ప్రభుత్వాలకు, ఇటు అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా ఉండటంలేదు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో చేరిన మహిళా కార్మికులకు సంబంధించి డెలివరీకి ముందు ఒక నెల , ఆ తరువాత మూడు మాసాల పాటు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి. ఆ తరువాత కూడా కొంత కాలంపాటు నెలకు మూడు రోజుల పాటు మహిళా కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి. కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి మహిళలకు గృహ వసతి కల్పించాలి. అలాగే భవన నిర్మాణ కార్మికుల్లోని వంటరి మహిళలకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలి. కార్మికుల ఇళ్లల్లో జరిగే వివాహాలకు, చదువులకు సంక్షేమ బోర్డ నుంచి సాయం అందించాలి. పని ప్రదేశాల్లో మహిళా కార్మికులకు రక్షణ కల్పించడంతో పాటు మంచినీరు, టాయిలెట్స్ సదుపాయం కల్పించాలి. భవన నిర్మాణాలు జరిగే అడ్డాల్లో కార్మికుల పిల్లలను

ఆడించడానికి ఆయాలేర్పాటు ఉండాలి. వారు ఆడుకునే ప్రదేశం కూడా ప్రభుత్వం కల్పించాల్సి ఉంటుంది.

మూలనపడిన సంక్షేమ బోర్డు

ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును మూలనపడేశాయి. దాని కార్యకలాపాలు స్తంభించాయి. దీంతో భవన నిర్మాణ కార్మికులకు పలు రూపాల్లో

ఇబ్బందులు, కష్ట-నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. కార్మికుల డబ్బుతో ఏర్పడిన సంక్షేమ బోర్డు వారికి ఆసరాగా ఉండాల్సిన దానిని గత, ప్రస్తుత ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేశారు.చాలా ఇబ్బందల్లో కార్మికులున్నప్పటికీ...సంక్షేమ బోర్డు అలంకారప్రాయం అయింది. 2000 సంవత్సరం నుంచి పూర్తిగా మూలనపడిందని కార్మిక నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. కార్మికుల, భవన యజమాని నుంచి వసూలు చేసిన సెస్ సుమారు రూ. మూడు వేల కోట్ల వరకు ప్రభుత్వం వద్దనే ఉంది. ఈ డబ్బును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా...ప్రభుత్వాలు ఈ నిధిని పక్కదారి పట్టిస్తున్నాయి. ఎటువంటి పథకాలు కూడా కార్మికులకు వర్తించడం లేదు. దీంతో అటు పనులు తక్కువై...కూలి కూడా ధరలకనుగుణంగా లేకపోవడం, సంక్షేమ బోర్డు నుంచి ప్రభుత్వం ఆదుకోనందున భవన నిర్మాణ కార్మికులు అవస్థలు వర్ణనాతీతంగా తయారయ్యాయి. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఒకటిన్నర లక్షల మంది కార్మికులుండగా, వీరిలో ఒక్క మహిళా కార్మికులు సుమారు 35 వేల మంది వరకు ఉంటారు. పది వేల మంది వరకు సంక్షేమ బోర్డులో ఇంకా పేర్లు నమోదు కావాల్సి ఉంది. సుమారు 20 వేల మంది వరకు నమోదు అయ్యారని రికార్డులు విధితం చేస్తున్నాయి. కానీ వీరందరికీ సంక్షేమ బోర్డు నుంచి ఒక్క పైసా కూడాసాయం రూపంలో రావడం లేదు. ఏ ఒక్క పథకం కూడా అమలు కావడం లేదు. పని చేసుకోవడానికి ఇసుక అందుబాటులో ఉండటం లేదు. ఉచిత ఇసుక అని ప్రభుత్వం ప్రచారం చేయడమే తప్పా...లోడింగ్, ట్రాన్స్‌పోర్టు , ఖర్చులుమొత్తం కలుపుకుంటే ట్రాక్టర్ ఇసుక రూ. మూడు వేల వరకు అవుతుందని కార్మికులు పేర్కొంటున్నారు. ట్రాక్టర్ ఇసుక రూ. 1500కు వస్తే పనులు ఎక్కువుగా జరుగుతుంటాయని, కార్మికులకు పనులు దొరుకుతాయని, తద్వార వచ్చే రాబడితో వారి కుటుంబాలు కూడా బాగుంటాయని కార్మిక నేతలు వ్యక్తం చేస్తున్నారు. అటు ఇసుక అందుబాటు లేక, ఇటు పథకాలు పూర్తిగా అమలు కాక, సంక్షేమ బోర్డులో నిధులు కార్మికులకు వినియోగించక పలు రూపాల్లో భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది.

- విహెచ్‌ఆర్

టిసిఎస్‌కు 617 మంది ఎంపిక

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి సంచలనం సృష్టించారు. ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ టిసిఎస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేసెమెంట్స్ డ్రైవ్‌లో 617 మంది విద్యార్థులు ఎంపికయ్యారని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పార్ధసారధి వర్మ వెల్లడించారు. నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిసిఎస్ సంస్థకు రికార్డు స్థాయిలో ఎంపిక అవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ వివిధ కంపెనీల నుంచి 2300 జాబ్ ఆఫర్స్ తమ విద్యార్థులు పొందారని, క్యాంపస్ ప్లేసెమెంట్స్ డ్రైవ్ కొనసాగుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తమ యూనివర్సిటీలో చదివిన ప్రతి విద్యార్థికి ప్లేసెమెంట్ వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని డాక్టర్ సారధివర్మ పేర్కొన్నారు. యూనివర్సిటీ క్యాంపస్ ప్లేసెమెంట్స్ డీన్ డాక్టర్ ఎన్‌బివి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా క్యాంపస్ ప్లేసెమెంట్స్ లభించేలా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలను యూనివర్సిటీకి అనుసంధానం చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ లేదా ఏదైనా డిగ్రీ కోర్స్ చేరిన విద్యార్థికి వారి మొదటి సంవత్సరం విద్య నుంచే ప్లేసెమెంట్స్‌కు సంబందించిన ప్రణాళిక ప్రకారం శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

స్కోడా 'కైలాక్' ధర ప్రకటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్కోడా ఆటో ఇండియా సబ్-4ఎం ఎస్‌ఐయువి విభాగంలోకి తొలిసారిగా ప్రవేశించిన కైలాక్ కార్ అందరినీ ఆకట్టుకుంటుందని స్కోడా ఆటో ఇంఛార్జి కె.మనిప్రసాద్ తెలిపారు. నగరంలోని స్కోడా ఆటోమొబైల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. కైలాక్ నాలుగు వేరియంట్ ఎంపికలలో వస్తుందని, క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్ం, ప్రెస్టీజ్, ఎసువి కైలాక్ క్లాసిక్ ట్రిమ్‌లలో ఉంటుందని అన్నారు. రూ 7.890 లక్షల ప్రారంభ ధరను కలిగి ఉందని తెలిపారు. టాప్-అఫ్-ది-లైన్ కైలాక్ ప్రెస్టీజ్ రూ 14.40 లక్షలకు విక్రయించబడుతుందని అన్నారు. డెలివరీలు వచ్చే నెల 27 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

రెవెన్యూ సంఘం అధ్యక్షుడిగా దేవప్రియుడు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం మండల గ్రామ రెవెన్యూ సంఘం అధ్యక్షునిగా పిట్ట దేవప్రియుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు సమావేశం అయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా దేవప్రియుడును, ఉపాధ్యక్షులుగా షేక్ కరీముల్లా, కోశాధికారిగా ఎన్నపు నాగ స్రవంతి, సెక్రటరీగా కొంగల రాజీవ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విసన్నపేట: సిపిఎం 25వ జిల్లా మహాసభలను

జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు సానికొమ్ము నాగేశ్వర్‌రెడ్డి కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో శనివారం ఆయన మాట్లాడుతూ జనవరి 3, 4, 5 తేదీల్లో తిరువూరులో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 60 సంవత్సరాల తర్వాత తిరువూరులో మహాసభలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేకల నాగేంద్రప్రసాద్, గొల్లపల్లి వెంకటరత్నం, చిన్నబాబు, విస్సంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

మరో విద్యుత్ పోరుకు సిద్ధం కండి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ్

ప్రజాశక్తి-వీరులపాడు: పెరిగిన విద్యుత్ బిల్లులపై మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ అన్నారు. సిపిఎం మండల కమిటీ సమావేశం షేక్ లాల్ అహ్మద్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు తిరగకముందే 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేయడం దారుణమన్నారు. విద్యుత్ ఛార్జీలు 30 శాతం ఉండగా సర్దుబాటు చార్జీలు, అదనపు చార్జీలు 70 శాతం ఉన్నాయన్నారు. ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు మాట తప్పిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేయాల్సిన బాధ్యత కూటమిపై ఉండగా భారాలు మోపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, మండల కమిటీ సభ్యులు పల్లెకంటి బాబు, అద్దంకి స్వామి, గుంజి వీరయ్య, షేక్ చాంద్ బేగం, గడ్డం ప్రభాకర్ పాల్గొన్నారు.

13న విఓఎల సమస్యలపై ధర్నా : కమల

ప్రజాశక్తి-వీరులపాడు: విఓఎల సమస్యల పరిష్కారానికి ఈ నెల 13న జరిగే రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయాలని విఓఎ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల పిలుపునిచ్చారు. విఓఎల మండల సమావేశం చాంద్ బేగం అధ్యక్షతన వీరులపాడులో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ శుక్రవారం విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం జరుగుతుందని, జిల్లాలోని విఓఎలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విఓఎలు రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులకు గురవుతున్నారని, ఎన్టీఆర్ జిల్లాలో కూడా అనేక చోట్ల అక్రమంగా తొలగించారని, మరి కొంతమందిని తొలగించడానికి లిస్ట్ తయారు చేశారని అన్నారు. ఈ సందర్భంగా తొలగించిన విఓఎలు తమ ఉపాధిని కోల్పోవడంతో హైకోర్టును ఆశ్రయించారని, తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, జిల్లా అధికారులు, అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా హైకోర్టు ఉత్తర్వులను అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి మాట్లాడుతూ వేతనాలు రాక

మాట్లాడుతున్న కమల

విఓఏలు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, నేటికీ నాలుగు నెలల గౌరవ వేతనం అందలేద తెలిపారు. విఓఎల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలనే హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్, టి.సుజాత, కె.కవిత, జి .నాగమ్మ, సుస్మిత, స్వాతి, ప్రశాంతి పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం: గత వారం రోజులుగా తమిళనాడులోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నిర్వహించిన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా కబడ్డీ పోటీలకు మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఎంపికైనట్లు ఆ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ రెండవ సంవత్సరం చదువుతున్న ఢిల్లీశ్వరి అశ్వినీలు,ఎ మొదటి సంవత్సరం బిఎస్సి చదువుతున్న హారికలు ఈ పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

13న రైతుల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: రైతుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 13న వైసిపి పోరాటానికి సిద్ధమైందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెల్లడించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక అన్నదాతలను రోడ్డున పడేసిందని, తుపాను ప్రభావంతో ఏపీలో వర్షాలు కురుస్తాయని తెలిసినా రైతులను అప్రమత్తం చేయలేదని మండిపడ్డారు. ఫలితంగా రైతులు పగలూ రాత్రీ తేడా లేకుండా ధాన్యం రాసుల దగ్గర కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.